## విత్తనచట్టం ముసాయిదాబిల్లుపై రైతులతో చర్చ
### పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై రైతులు, లబ్ధిదారులతో, ప్రయోజకుల, విత్తన కంపెనీ ప్రతినిధులు, అధికారులతో చర్చ జరిగింది. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధ్యక్షతన మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్‌తో పాటు జిల్లా వ్యవసాయ ఎడి అధికారి వెంకట్రామరెడ్డి పాల్గొని రైతులతో, లబ్ధిదారులతో, విత్తన కంపెనీ ప్రతినిధులు, ప్రయోజకులతో విత్తన చట్టం ముసాయిదా బిల్లుపై చర్చించారు. వీరి నుంచి విత్తన చట్టంపై అభిప్రాయాలు, సూచనలు, సలహాలు అధికారులు సేకరించారు. పలువురు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని నూతన విత్తన చట్టంలో రైతుల హక్కులను కాపాడాలని కోరారు.



# రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్
# వార్త

## ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి
**-వికారాబాద్ ఆర్‌డిఓ వాసుచంద్ర**

**కోట్‌పల్లి, డిసెంబరు, 1, ప్రభాతవార్త;**
ఎన్నికల విధుల పట్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ ఆర్‌డిఓ వాసుచంద్ర అన్నారు. సోమవారం కోట్‌పల్లి మండలపరిధిలోని కరీంపూర్, ఎన్నారం, కోట్‌పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న స్థానిక ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీలను పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీచేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలుతీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను అదేశించారు. సర్పంచ్ అభ్యర్థి, వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును రోజువారీగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని క్షేత్రస్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆయన వెంట ట్రైనీ కలెక్టర్, తహసీల్దార్ శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓ సర్పంచ్ ఖరీదు రూ.45 లక్షలు...!!
### ☛ఏకగ్రీవాలకు..జై ☛గుళ్ల పేరిట వేలం పాటలు ☛సిఎం సోదరుడి గుర్రు ?

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**
గ్రామపంచాయతీ ఎన్నికల్లో ముందెన్నడూ లేని విధంగా ఈసారి ఏకగ్రీవాల వైపు అడుగులు పడుతున్నాయి. ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుండటం, అన్ని వర్గాల ఓటర్లను తమకు అనుకూలంగా మలుచుకోవడం కష్టతరమని భావించి ఏకగ్రీవంగా సర్పంచ్‌గా గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఏకగ్రీవంగా గెలిపిస్తే ఆ ఊళ్లో ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం చేస్తామని పలువురు అభ్యర్థులు ముందుకు వచ్చారు. ఇంకా పలు గ్రామాల్లో ప్రత్యర్థులను కొనుగోలు చేసేందుకు గుట్టుచప్పుడు కాకుండా వేలం పాట పాడినట్లు సమాచారం. అధికార కాంగ్రెస్, విపక్ష బిఆర్‌ఎస్ అగ్రనేతలు తలనొప్పి లేకుండా ఏకగ్రీవాలకే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం తొలిదశ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన, అభ్యంతరాలు, ఉపసంహారణ ప్రక్రియ కొనసాగుతోంది. దానివల్ల ఏకగ్రీవాలపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. అనధికారిక సమాచారం మేరకు ఏకగ్రీవ సర్పంచ్‌లు రెండు డజన్ల సంఖ్యలో ఉండవచ్చని అంచనా. సిఎం రేవంత్‌రెడ్డి సొంతనియోజకవర్గం కొడంగల్‌లో ఇప్పటివరకు 12మంది కాంగ్రెస్ మద్దతుదారులు ఏకగ్రీవంగా సర్పంచ్‌లుగా ఎన్నికయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. బొంరాస్‌పేట మండలం సాలీడాపూర్, మదన్‌పల్లి తండా, జానకంపల్లి, నాగిరెడ్డిపల్లి, కట్టుకాల్వ తండా, టేకులగడ్డ తండా, పాలబాయి తండా, బురాన్‌పూర్, దుద్యాల మండలంలో సంగాయిపల్లి, దౌల్తాబాద్ మండలంలో తిమ్మాయిపల్లి, బండివాడ, కొడంగల్ మండలం చిట్లపల్లి పంచాయతీ ఏకగ్రీవమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. బొంరాస్‌పేట మండలం బురాన్‌పూర్‌లో బిఆర్‌ఎస్ మద్దతుదారుడు ఏకగ్రీవమయ్యే ఛాన్స్ ఉందని సమాచారం. గ్రామంలో కొంత మంది పెద్ద మనుషులు తీసుకున్న నిర్ణయంపై సిఎం సోదరుడు తిరుపతిరెడ్డి గుర్రుగా ఉన్నట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీ నేతలకు క్లాస్ తీసుకున్నారని కూడా సమాచారం. ఏకగ్రీవ సర్పంచ్‌ల సంఖ్యపై కచ్చితమైన నిర్ధారణకు రావాలంటే మరో రెండు రోజులు వేచి చూడాల్సిందే. బరిలో ఉన్న అభ్యర్థుల మనసు మార్చుకొని పోటీకి దిగే అవకాశాలు లేకపోలేదని అంటున్నారు. తాండూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా ఏకగ్రీవాల జోరు కొనసాగవచ్చు. యాలాల మండలంలో కిష్టాపూర్, సంగెంఖుర్దు గ్రామపంచాయతీల్లో ఏకగ్రీవం చేసినట్లు సమాచారం. బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లో ఒకటిచొప్పున ఏకగ్రీవంగా గెలుపొందే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. అందరి అంచనాలు తలకిందులు చేస్తూ పోటీ కూడా జరుగవచ్చని భావిస్తున్నారు. జనరల్ స్థానాల్లో కులాల ప్రాతిపదికన ఓట్లను మలుచుకునే యత్నాలు సాగుతున్నాయి. నాలుగైదు రోజులుగా రహస్య మంతనాలు, బేరసారాలు జరుగుతున్నాయి. డబ్బు, మద్యం ప్రలోభాలు కొనసాగుతున్నాయి.

## ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి
**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని, మకరంద్ మంద ఐఎఎస్‌తో కలిసి మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాణి కుముదిని మాట్లాడుతూ.. రెండవ విడత నామినేషన్ల స్వీకరణ, వచ్చిన నామినేషన్ల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల సిబ్బంది కేటాయింపు, పోస్టల్ బ్యాలెట్ బ్యాలెట్ బాక్సులు, శాంతిభద్రతలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, నామినేషన్ల పరిశీలనకూడా నిర్వహించడం జరిగిందన్నారు. ఎన్నికలను ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించేందుకు జిల్లాస్థాయి మండల స్థాయిలలో అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణకు రాండమైజేషన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని, అవసరమైన బ్యాలెట్ బాక్సులను కేటాయించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కూడా సమకూరుస్తున్నట్లు తెలియజేశారు. జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ప్రశాంత్‌జీవన్‌పాటిల్ ఐఎఎస్ మాట్లాడుతూ.. పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్‌శాఖ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత ఎన్నికల సిబ్బంది, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జడ్పి సిఈఓ కృష్ణారెడ్డి, సిపిఓ సౌమ్య, జిల్లా ఆడిట్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి, డిఎం సివిల్ సప్లయ్ హరీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం
**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

**వికారాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజాఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 16 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలు అదనపు కలెక్టర్‌తోపాటు డిఆర్‌ఓ మంగ్లీలాల్, ఆర్డీఓ వాసుచంద్ర, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, భూసమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు వచ్చాయని, అట్టి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచకుండా సమస్యలు సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలి
**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**



ఫిర్యాదులు స్వీకరించిన అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే సంబంధిత అధికారులు పరిశీలించి ఆ సమస్యలను పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లావ్యాప్తంగా ప్రజలనుంచి 129ఫిర్యాదులు, దరఖాస్తులు, వినతులు అందినట్లు తెలిపారు. ప్రజలనుంచి అందిన దరఖాస్తులను, ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పరిష్కరించటానికి తగుచర్యలు తీసుకోవాలని జిల్లా అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులు, ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్లియర్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ హరిప్రియతో పాటు పలువురు జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్‌లో రెండోరోజు నామినేషన్‌లు
**-బాకారం క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని తనిఖీచేసిన డిసిపి,**
**-శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించాలి, యోగేష్‌గౌతమ్ ఐపిఎస్**
**-నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్ గౌతమ్‌కుమార్**

**మొయినాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
మొయినాబాద్‌లో రెండోరోజు స్థానిక సర్పంచ్ వార్డు మెంబర్‌లకు నామినేష్లన్ల జోరు పెరిగింది, ఎన్నికలు మొయినాబాద్ మండలంలోని బాకారం జాగిర్‌లో ఉన్న క్లస్టర్ నామినేషన్ సెంటర్‌ను తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా రాజేంద్రనగర్ జోన్ డిసిపి యోగేష్‌గౌతమ్ ఐపిఎస్ సందర్శించి నామినేషన్‌ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికలనిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, నియమ నిబంధనల అమలుపై సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. ఏర్పాట్లు, భద్రత, ప్రజలకు ఇబ్బందులుకలగకుండా తీసుకుంటున్నచర్యలను అధికారులు సమీక్షించారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకొకుండా ముందస్తుజాగ్రతలు తీసుకోవాలని స్థానిక పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎసిపి బి.కిషన్, మొయినాబాద్ సిఐ పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

**బాకారం నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్...**
మొయినాబాద్ మండలంలోని బాకారంలో ఏర్పాటుచేసిన క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని మొయినాబాద్‌మండలతహసీల్దార్ గౌతమ్‌కుమార్ సందర్శించారు. ఎన్నికల నామినేషన్‌సెంటర్‌కు వెల్లి అధికారులను వచ్చిన నామినేషన్‌లను, పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు కావాల్సిన ఎలాంటి అవసరమున్నా ముందస్తుగా తెలియజేయాలని వారికి గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ రాజేష్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్‌రహదారిపై మైసమ్మగుట్ట అండర్‌పాస్ నిర్మాణం
**-అండర్‌పాస్ స్థలం ఫైనల్..ఎంపి, ఎమ్మెల్యేల స్థల పరిశీలన**



జాతీయ రహదారిపై అండర్‌పాస్ నిర్మించే స్థలం పరిశీలిస్తున్న ఎంపి రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
హైదరాబాద్-భూపాలపట్నం జాతీయరహదారి (163)పై ఘట్‌కేసర్ బైపాస్ రహదారిలో మైసమ్మగుట్ట వద్ద సంవత్సర కాలంలో అండర్‌పాస్ నిర్మాణం పూర్తిచేసేందుకు పనులు చేపట్టాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అధికారులను ఆదేశించారు. ఘట్‌కేసర్ బైపాస్ రహదారిని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి మైసమ్మగుట్ట అండర్‌పాస్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా మాజీ కౌన్సిలర్ బండారి అంజనేయులు ఆధ్వర్యంలో మైసమ్మగుట్టకాలనీ వాసులు, హాస్టల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో వచ్చి ఎంపి రాక కోసం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు వేచిచూసారు. ఎంపి 9గంటలకు రావాలసి ఉండగా మధ్యాహ్నం 12:30గంటలకు చేరుకోగా అంతకంటే ముందుగా ఎమ్మెల్యే మల్లారెడ్డి వచ్చి స్థానికులతో మాట్లాడారు. మైసమ్మగుట్టకాలనీ, హాస్టల్‌కి వెళ్లే రోడ్డు వద్ద అండర్‌పాస్ నిర్మాణం చేస్తే సౌకర్యంగా ఉంటుందని గతంలో రహదారిదాటే ప్రయత్నంలో ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురై చనిపోయారని స్థానికులు ఎంపి, ఎమ్మెల్యేల దృష్టికి తెచ్చారు. మైసమ్మగుట్టకాలనీ, హాస్టళ్ల విద్యార్థులు, కూలీలు, భక్తులకు అనుకూలంగా ఉండే విధంగా హైటెన్షన్ వైర్లకు దూరంగా అండర్‌పాస్ ఏర్పాటు చేయాలని ఎంపి, ఎమ్మెల్యేలు రహదారి అధికారులు, కాంట్రాక్టరుకు సూచించారు. రూ. 150కోట్లతో హైవేపై నాలుగు అండర్‌పాస్‌లను మంజూరు చేశారని, ప్రజలు అండర్‌పాస్‌పై ఆందోళన చెందకూడదని, అందరికీ సౌకర్యంగా ఉండే విధంగా నిధులు మంజూరు ద్వారా రోడ్డు అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. గతంలో తాను ఎంపిగా ఉన్న సమయంలో సర్వీస్‌రోడ్డు మంజూరు చేయించి వేయించామని, ప్రస్తుత ఎంపి రాజేందర్ అండర్‌పాస్‌లను మంజూరు చేయించారని ఎమ్మెల్యే మల్లారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపిపిలు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బండారి శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానావత్ రెడ్డియా నాయక్, కెఎస్‌ఆర్ ఇంఫ్రాహోల్డింగ్స్ అధినేత కొంతం సత్తిరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, గుండ్ల బాల్‌రాజ్, మాజీ ఎంపిటిసి నర్సింగ్‌రావు, మాజీ కౌన్సిలర్లు బండారి ఆంజనేయులు, బేతాల నర్సింగ్‌రావు, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కందకట్ల పద్మారెడ్డి, మున్సిపల్, మండల బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, బసవ రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శులు చెల్లక శ్రీధర్, మంగు రాధిక, పోలు భాస్కర్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మిడి దామోదర్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు బేలె సురేశ్, ఎర్రోళ్ల మురళీ, నాయకులు బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, బద్దం జగన్మోహన్‌రెడ్డి, మెడబోయిన సంజీవ, రాధాకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సేవలను-విధి నిర్వహణను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం
**-శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు ఉత్తమ ర్యాంకుల పంట**
**-దేశంలో 7వ ర్యాంకు, రాష్ట్రంలో 1వ ర్యాంకు దక్కిన వైనం**
**-ఆకర్షణీయంగా పోలీస్‌స్టేషన్.. పోలీసుల్లో, స్థానికుల్లోనూ హర్షం**



శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ భవనం, ప్రాంగణం దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
శామీర్‌పేట పోలీసులు అందిస్తున్న సేవలను, వారి విధి నిర్వహణను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు ఉత్తమ ర్యాంకుల పంట పండింది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు ఉత్తమ ర్యాంకులు రావటంతో ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రతియేటా దేశంలో 10 పోలీస్ స్టేషన్‌లను ఉత్తమ పోలీస్‌స్టేషన్‌లుగా ఎంపిక చేయటానికి కేంద్ర హోంమంత్రిత్వశాఖ (మినిస్ట్రీ ఆఫ్ హోంఅఫైర్స్-ఎంహెచ్‌ఎ) వివరాలు సేకరించి ఉత్తమ ర్యాంకులను ఉత్తమ పోలీస్ స్టేషన్‌లను ఎంపికచేసి ప్రకటించటం జరుగుతుంది. దీనిలో భాగంగానే శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌ను కేంద్ర హోంమంత్రిత్వశాఖ ప్రతినిధి బృందం సందర్శించి పోలీసుల పనితీరును, రికార్డుల నిర్వహణను, బాధితులతో పోలీసులు మర్యాదపూర్వకంగా వ్యవరించే తీరును, ఫిర్యాదులు సమయానికి పరిష్కరించటం, పరిసరాల పరిశుభ్రత, గార్డెనింగ్, పోలీసుల సేవలు, సిసిటిఎన్‌ఎస్ పని, సిబ్బంది నైపుణ్యం వంటి అంశాలను ఎంహెచ్‌ఎ పరిగణలోకి తీసుకుని ఎంపిక చేయటం జరుగుతుంది. అయితే ఆ అంశాలను పరిగణలోకి తీసుకుని శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌ను ఉత్తమంగా కేంద్ర హోం మంత్రిత్వశాఖ దేశంలో ఏడవ ర్యాంకును, తెలంగాణ రాష్ట్రంలో మొదటి ర్యాంకును ప్రకటించటంతో ప్రత్యేకతను చాటుకుంది. శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు ప్రతిష్ఠాత్మక ఉత్తమ ర్యాంకులు రావటంతో పోలీసుల్లోనూ, స్థానికుల్లోనూ హర్షం వ్యక్తం అవుతుంది. మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి, మేడ్చల్ జోన్ ఎడిసిపి పురుషోత్తం, పేట్‌బషీరాబాద్ ఎసిపి బాలగంగిరెడ్డి, శామీర్‌పేట ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్‌తో పాటు పోలీసులను అభినందించారు.

ఈ సందర్భంగా శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ పేర్కొంటూ శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు దేశంలో ఏడవ ర్యాంకు, తెలంగాణలో మొదటి ర్యాంకు రావటం సంతోషంగా ఉందని అన్నారు. సైబరాబాద్ పోలీసు అధికారుల, శామీర్‌పేట పోలీస్ ఎస్‌ఐల, సిబ్బంది సహకారంతో విధి నిర్వహణలో, సిబ్బంది పనితీరు మెరుగ్గా ఉండటం, పిఎస్ ప్రాంగణం అంతా ఆహ్లాదకరంగా, ప్రజలకు ఆకర్షణీయంగా గార్డెన్, పోలీస్‌స్టేషన్‌లోపల ఆహ్లాదకర ప్రశాంత వాతావరణం ఉండి ప్రజలకు సేవలు అందిం చటంలో పోలీసులందరి సమష్టి కృషితోనే, పై అధికారుల, సిబ్బంది సమన్వయంతో విధి నిర్వహణ కొనసాగటం వల్ల శామీర్‌పేట పోలీస్ స్టేషన్ ర్యాంకులను సాధించుకుందని, పోలీసుల్లో సంతోషాన్ని, ఉత్సాహాన్ని నింపిందని శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్
**-సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికకోసం జారీచేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్**



అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
గ్రామ పంచాయతీ ఎన్నికలు పురస్కరించుకుని వికారాబాద్ మండలం పులుమద్ది గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వికరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం తనిఖీ చేశారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలు క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలు అమలు చేయ కూడదని అన్నారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలు అయ్యేలా చూడాలని అన్నారు. నిర్ణీత గడువు లోపల నామినేషన్‌లు స్వీకరించేందుకు టోకెన్లు జారీచేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలు తెలుపుతూ, వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి, అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. కలెక్టర్‌తో పాటు ట్రైని కలెక్టర్ హర్స్ చౌదరి, ఎంపీడీఓ నవీన్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, అధికారులు తదితరులు ఉన్నారు.

## కలెక్టర్‌పై దాడి కేసులో ఎ2 లగచర్ల సురేష్ బైండోవర్..



తహసీల్దార్ ముందు సురేష్‌ను బైండోవర్ చేస్తున్న పోలీసులు

**దుద్యాల్, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
గత సంవత్సరం నవంబరు 11న కలెక్టర్‌పై దాడి కేసులో ఎ2 నిందితుడు లగచర్ల సురేష్‌ను దుద్యాల్ పోలీసులు తహసీల్దార్ కిషన్ దగ్గర బైండోవర్ చేశారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో గొడవలు జరిగే అవకాశం ఉందని ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎలాంటి గొడవలు, అల్లర్లు సృష్టించిన, పాల్గొన్న ఒక లక్ష రూపాయల వరకు జరిమాన, కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్ కిషన్ తెలిపారు. కానిస్టేబుల్ కిషన్‌నాయక్ తదితరులు అక్కడ ఉన్నారు.



వర్గల్‌లో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, విద్యార్థులు

## ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

**వర్గల్, డిసెంబరు 1 (ప్రభాతవార్త):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వర్గల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెచ్ఐవి వ్యాధి సంక్రమణ, ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు మాట్లాడుతూ 2030 వరకు ప్రపంచంలో ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టే దిశలో మనమందరం కలిసి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది, ఆశాలు, కెజిబివి విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**గజ్వేల్‌లో...**




ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**గజ్వేల్, డిసెంబరు 1 (ప్రభాతవార్త):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనితఅబ్రహాం, రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ పి.శ్రీలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.సరోజ, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కమల క్రిస్టియానా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ఉమారాణిలు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్‌పై సరైన సమాచారం ప్రజల్లోకి చేరేలాచేయడం అత్యవసరమన్నారు. కార్యక్రమంలో బోధనా సిబ్బంది డాక్టర్ పి.జయరాజు, బి.కస్తూరి బాయి, ఎస్.వీరయ్య, డి.శ్రీలత, ఆర్.సునీత, జి.రమణారెడ్డి పాల్గొన్నారు.

**పాములపర్తి పాఠశాలలో...**




పాములపర్తి పాఠశాలలో ఎయిడ్స్ సింబల్‌ను ప్రదర్శిస్తున్న దృశ్యం

**మర్కుక్, డిసెంబరు 1 (ప్రభాతవార్త):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని సోమవారం మండల పరిధిలోని పాములపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో భారీ రెడ్ రిబ్బన్‌తో హెచ్ఐవి సింబల్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, దాని నివారణ పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆరోగ్యవంతమైన జీవన విధానంపై విద్యార్థులకు పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వంటేరు శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెద్దచింతకుంటలో...**




ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**నర్సాపూర్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** జాతీయ సేవా పథకంలో భాగంగా సోమవారం నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వలంటీర్ల ఆధ్వర్యంలో పెద్ద చింతకుంట గ్రామం శివాజీ నగర్‌లో ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ప్ల కార్డులు, నినాదాల ద్వారా ఎయిడ్స్ వ్యాధిని వివరిస్తూ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ శ్రీ డాక్టర్ ఆదెప్ప, అధ్యాపకులు రమేష్ ,హేమంత్ కుమార్, మహేందర్ రెడ్డి, రాము మరియు వాలంటీర్లు పాల్గొన్నారు

## ప్రాణాంతక వ్యాధుల నుంచి అప్రమత్తంగా ఉండాలి

### సివిల్ జడ్జి, న్యాయమూర్తి హేమలత




మాట్లాడుతున్న సివిల్ జడ్జి, న్యాయమూర్తి హేమలత

**నర్సాపూర్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** ప్రాణాంతక వ్యాధుల నుంచి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సివిల్ జడ్జి న్యాయమూర్తి హేమలత అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో వరల్డ్ హెచ్ఐవి ఎయిడ్స్ డే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హేమలత హాజరై మాట్లాడుతూ సమాజంలో యువతి, యువకులు, ప్రజలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా శ్రేష్టమైన ఆహారాన్ని తీసుకొని శారీరక వ్యాయామం, యోగాసనాలు అలవర్చుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు నిరూపమ, రాము, లీగల్ సర్వీస్ న్యాయవాది సిహెచ్ స్వరూప రాణి, సీనియర్ న్యాయవాది ఆర్ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది శివపార్వతి, ధనశ్రీ, పద్మప్రియ ఉన్నారు.

## వైభవంగా 18వ అయ్యప్ప మహా పడిపూజ

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 1 (ప్రభాతవార్త):** పట్టణంలోని హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవాలయంలో సోమవారం మాదాసు కృష్ణ గురుస్వామి 18వ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ అయ్యప్పస్వామి కరుణకటాక్షాలతో అందరూ బాగుండాలని, స్వామి మాలధారణ శ్రేష్టమని, అయ్యప్ప మాలధారణ వేసిన వారికి, అయ్యప్పను దర్శించుకున్న వారికి అంతా మంచి జరుగుతుందన్నారు. మాదాసు కృష్ణగురుస్వామి మాట్లాడుతూ అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నందబాలశర్మ, నాచారం ఆలయ డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, కొండపోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఆలయ గౌరవ అధ్యక్షుడు ఉప్పల మెట్టయ్య, ఉపాధ్యక్షుడు దుర్గం, ప్రధాన కార్యదర్శి రవీందర్, కోశాధికారి నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు నక్క రాములుగౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, కప్ప భాస్కర్, జంగం రమేష్, సురేష్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలి

### జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి




మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

**గజ్వేల్, డిసెంబరు 1 (ప్రభాతవార్త):** మెదక్ పట్టణంలో ఈనెల 7,8,9 తేదీలలో జరిగే సిఐటియు రాష్ట్రమహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి పిలుపునిచ్చారు. సోమవారం గజ్వేల్‌లోని టివైఆర్ గార్డెన్‌లో నిర్వహించిన రాణే మద్రాస్ లిమిటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ 1970లో ఆవిర్భవించిన సిఐటియు దేశవ్యాప్తంగా ఉన్న సంఘటిత, అసంఘటిత, ఉద్యోగ, కార్మిక, ప్రజా ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు చేస్తుందని అన్నారు. అధికారంలో ఉన్న బిజెపి కేంద్ర ప్రభుత్వ పాలకులు అక్రమంగా తెచ్చిన లేబర్ కోడ్‌లు కార్మికవర్గానికి గొడ్డలిపెట్టు లాంటివని, ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తు పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీస వేతన సవరణ చేయకుండా, కేంద్ర ప్రభుత్వ లేబర్‌కోడ్‌ల ద్వారా కార్మికులను నట్టేట ముంచుతున్నారని ఆరోపించారు. సిఐటియు రాష్ట్ర మహాసభలలో కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, నూతన లేబర్ కోడ్‌ల రద్దు, ఐక్య పోరాటాలు తదితర వాటిపై చర్చించి ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. ఈనెల 7న మెదక్‌లోని వ్యవసాయ మార్కెట్ నుండి చిల్డ్రన్స్ పార్కు వరకు కార్మిక మహా ప్రదర్శనతో పాటు బహిరంగసభ ఉంటుందని, ప్రతి ఒక్క కార్మికుడు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దువ్వల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి నాసగోని వేణుగోపాల్, ముఖ్య ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, కోశాధికారి అల్వాల శేఖర్‌రెడ్డి, యూనియన్ నాయకులు ఎస్.రంగారెడ్డి, వి.వెంకటరావు, ఎస్.రవికుమార్, మల్లయ్య, రాజగోపాల్, విమల, అరుణ, నర్సింలు, గిరిధర్‌రావు, బాల్‌కుమార్, శ్రీనివాస్, రవికుమార్, రమేష్, కిషోర్, లక్ష్మణ్, రమేష్, చంద్రమౌళి, ఎల్లయ్య, సంతోష్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి ఆర్‌ఎంపి, పిఎంపిలను సత్కారిస్తున్న దృశ్యం

## పద్మశాలి ఆర్‌ఎంపి, పిఎంపిలు వృత్తిలో రాణించాలి

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** పద్మశాలి ఆర్‌ఎంపిలు, పిఎంపిలు వృత్తిలో రాణించి పేదలకు సేవలు అందిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని సిద్దిపేట పట్టణ పద్మశాలి సమాజం అధ్యక్షులు కాముని రాజేశం అన్నారు. సోమవారం సిద్దిపేటలోని పద్మశాలి సమాజం ఆధ్వర్యంలో పద్మశాలి ఆర్‌ఎంపి,పిఎంపిలను ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌ఎంపి, పిఎంపిల పద్మశాలి సమాజ పటిష్టతకు కృషి చేయాలన్నారు. సిద్దిపేట ఆర్‌ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముదిగొండ శ్రీనివాస్ మాట్లాడారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సిరిగాది బాలరాజు, ఉపాధ్యక్షులు శ్రీహరి, కోశాధికారి సూరం ప్రసాద్, సహాయ కార్యదర్శులు రవితేజ, చిలుక అంజనేయులు, కార్యవర్గ సభ్యులు పి.శ్రీనివాసళ్, అడేపు నాగరాజు, సిరిమల్లె సునీత పాల్గొన్నారు.

## బిజెపిలో భారీ చేరికలు



బిజెపిలో చేరినవారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న రాధా మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** పట్టణంలోని బిజెపి కార్యాలయంలో సోమవారం జిల్లా అధ్యక్షుడు వాల్డాస్ రాధా మల్లేష్‌గౌడ్ సమక్షంలో మండల అధ్యక్షుడు నీలి నాగేష్ నేతృత్వంలో పలువురు నాయకులు బిజెపిలో చేరారు. నర్సాపూర్ మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన మొగులయ్యతోపాటు పలువురు బిజెపిలో చేరారు. అదేవిధంగా ఎల్లాపూర్ సర్పంచ్‌గా బిజెపి అభ్యర్థిని జిల్లా అధ్యక్షులు వాల్డాస్ రాధా మల్లేష్ గౌడ్ నియమించడం జరిగింది. బిజెపిలో చేరినవారికి మల్లేష్‌గౌడ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బాదే బాలరాజ్ ఎల్లాపూర్ బూత్ అధ్యక్షులు నాగరాజు మండల ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పట్టణ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి సంఘసాని రాజు పట్టణ కో కన్వీనర్ నరేందర్ బూత్ అధ్యక్షులు మల్లేష్ వీరేష్ బిజెపి సభ్యులు నాగేష్ గౌడ్ శీను పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**వెల్దుర్తి, డిసెంబరు 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చెరువుల్లో చేపలు పిల్లను వదులుతున్నామన్నారు. ఇందులో భాగంగా సోమవారం వెల్దుర్తిలోని కుడి చెరువు, దేవతల చెరువుల్లో ఉచితంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని జిల్లా మత్స్యశాఖ అధికారి సంతోష్ కుమార్ అన్నారు. దీంతో వచ్చేశాక సకార సంఘాల్లో ఉన్న మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఉచితంగా విడుదల చేసిన చేపలతో అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఇందులో భాగంగా దేవతల చెరువులో. మూడు లక్షల 70 వేల ఐదువందల చేప పిల్లలను వదలడం జరిగిందన్నారు. అలాగే కుడి చెరువులో మూడు లక్షల 70 వేల చేప పిల్లలను వదలడం జరిగిందని ఆయన తెలిపారు. చేప పిల్లల రకాలు. బొచ్చ..మృగాల. రాహు. చేప పిల్లను ఉచితంగా వివిధ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ ఎఫ్ఓ. శేఖర్ ఫీల్డ్ మెన్. గంగపుత్ర సంఘం అధ్యక్షులు బాలరాజ్. కార్యదర్శి అశోక్. కోశాధికారి శ్రీనివాస్. డైరెక్టర్ మల్లేష్. మధు. లతోపాటు సురేష్. రాజు. కృష్ణ. అశోక్. ఆంజనేయులు. సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



చెరువులో చేపలు పిల్లను వదులుతున్న సంతోష్ కుమార్ తదితరులు



అక్రమంగా గోవులను తరలింపును అడ్డుకున్న బిజెపి నాయకులు

## గోవులను అక్రమంగా తరలిస్తున్న డిసిఎం పట్టివేత

### పోలీసులకు అప్పగించిన బిజెపి నేతలు

**నర్సాపూర్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** గోవులను అక్రమంగా తరలిస్తున్న డీసీఎంను సోమవారం నర్సాపూర్‌లోని చౌరస్తాలో బిజెపినాయకులు, గోరక్షక్ సమితి సభ్యులు పట్టుకున్నారు.అనంతరం గోవులను, డీసీఎంను పోలీసులకు అప్పగించారు. పోలీసులు గోవులను జియాగూడ గోశాలకు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్ దాస్ రాధా మల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ నవంబర్ నెల 25న ఓ కంటైనర్‌లో 80 గోవులను అక్రమంగా తరలిస్తుంటే అడ్డుకొని పోలీసులకు అప్పగించామన్నారు. కాగా వారంరోజులు గడవకముందే మళ్లీ డీసీఎంలో గోవులను తరలించడం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గోవుల తరలింపులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, పట్టణ అధ్యక్షుడు నీరుడు చంద్ర య్య, మండల అధ్యక్షుడు నీలి నాగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి బోర్ వెల్ రాంరెడ్డి, సంఘసాని రాజు, బిజెవైఎం నాయకులు అరవిందుగౌడ్ వాల్దాస్, బిజెపి నాయకులు, గోరక్షక్ సమితి సభ్యులు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్, డిసెంబరు 1, ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బిజెపి నుంచి సోమవారం నర్సాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో రుస్తుంపేట గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు పోచయ్య, శ్రీశైలం కొల్చారం మండలం రంగంపేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ శివంపేట మండలం పంబండ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆయా పార్టీలకు రాజీనామాచేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## మానవ జన్మకు సూర్యుని వెలుతురులాంటిది భగవద్గీత

### -భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 1 (ప్రభాతవార్త):** గీత జయంతిని పురస్కరించుకొని కృష్ణ, అర్జునుడు చిత్రాన్ని నల్లని నువ్వులు ఉపయోగించి అద్భుతంగా చిత్రించిన చిత్రాన్ని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సోమవారం రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ గీత మనిషిలోని నిరాశను పోగొట్టి ఆశా జీవితా మారుస్తుందన్నారు. భగవంతుడు స్వయంగా గానంచేయబట్టి అది భగవద్గీత అయ్యిందన్నారు. నేటి తరానికే కాదు రాబోయే ఎన్నో తరాలకు భగవద్గీత ఓ గొప్ప కరదీపిక అన్నారు. తన కర్తవ్యాన్ని తానే నిర్వహించాలని, అందులోనే ఆనందం ఉందన్నారు. మానవ జన్మకు సూర్యుని వెలుతురు లాంటిది భగవద్గీత అని, ప్రతి ఒక్కరు చదవాలన్నారు.






నల్లని నువ్వులతో చిత్రించిన కృష్ణ, అర్జునుల చిత్రం

# కార్మికుల హక్కుల సాధనకు సిఐటియు పోరాటాలు

### జిల్లా అధ్యక్షుడు సందబోయిన ఎల్లయ్య




సిఐటియూ మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

1970 నుంచి నేటీ వరకు సిఐటియూ కార్మిక వర్గాన్ని ఒకే వర్గంగా ఏకంచేసి కార్మికుల హక్కులకై ఐక్య పోరాటాలు నిర్వహిస్తుందని సిఐటియూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. ఈ నెల 7,8.9వ తేదీలలో మూడు రోజుల పాటు మెదక్ పట్టణంలోని చిల్డ్రన్ పార్కులో నిర్వహించే సిఐటియూ రాష్ట్ర 5వ జిల్లా మహాసభల వాల్ పోస్టర్‌ను జిల్లా కేంద్రంలోని కార్మిక దర్శక భవనంలో సోమారం ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నమా ఉదారవాద విధానాల కారణంగా కార్పొరేట్ సంస్థలు, పారిశ్రామికవేత్తలు మాత్రమే ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలు, వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు,రైతులు, వ్యవసాయ కార్మికులు, సాధారణ ప్రజలు ప్రభుత్వాల విధానాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర సర్కార్ కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేమర్ కోడ్లను తెచ్చిందన్నారు. దేశ సహజ వనరులను కొద్ది మంది కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ మరిన్ని సమరశీల పోరాటాలకు కార్మికవర్గాన్ని సన్నదం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిఐటియూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలకు సిఐటియు ఉమ్మడి రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాఘవులు, అఖిలభారత అధ్యక్షులు డాక్టర్ కె,హేమలత, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్క రాములు, పాలడుగు భాస్కర్ తదితరులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియూ నాయకులు గొడ్డు బర్ల భాస్కర్, చొప్పరి రవికుమార్, ఎం.డి. సాధిక్,రాజు, ఎం.డి సాజిత్ పాల్గొన్నారు.



పోలీస్ కిష్టన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తూంకుంట నర్సారెడ్డి

## గజ్వేల్‌లో పోలీస్ కిష్టన్న వర్ధంతి

**గజ్వేల్/గజ్వేల్ టౌన్, డిసెంబరు 1 (ప్రభాతవార్త):** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టన్న వర్ధంతిని సోమవారం గజ్వేల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కిష్టన్న చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ముదిరాజ్ సంఘం నాయకుడు గుంటుకు శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ కిష్టన్న విగ్రహాన్ని రాష్ట్రంలో నెలకొల్పాలని, అతని త్యాగాన్ని గుర్తించి జిల్లాకు అతని పేరు పెట్టాలని ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, నక్క రాములు గౌడ్, మతీన్, సమీర్, గాడిపల్లి శ్రీనివాస్, శివులు, జంగం రమేష్‌గౌడ్, పిట్ల ఆంజనేయులు, కొట్టాల శ్రీనివాస్, చింత శ్రీనివాస్, గుంటుకు బిక్షపతి, గుంటుకు మల్లేశం, గుంటుకు పెద్దరాజు, గుంటుకు స్వామి, రమేష్, కేశమైన భాస్కర్, చిక్కుడు రాజు, భాను, యాదగిరి, కనకయ్య, సతీష్, విజయ్, శ్రీను, పాపయ్య, రొట్టెల శ్రీనివాస్, దేవేందర్, కదుల్ల ఎల్లేశం, శ్రీరామ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో...**

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన మలిదశ ఉద్యమకారుడు, అమరుడు పోలీస్ కిష్టన్న వర్ధంతిని సోమవారం గజ్వేల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కిష్టన్న చిత్రపటానికి ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**సిద్దిపేటలో...**

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 1, ప్రభాతవార్త :** తెలంగాణ మలిదశ తొలి అమరుడు పోలీసు కిష్టయ్య వర్ధంతి వేడుకలను సిద్దిపేటలో సోమవారం ఘనంగా నిర్వంచారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించి సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని రంగధాంపల్లి చౌరస్తాలోని అమవీరుల స్తూపం వద్ద పోలీసు కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పోలీసు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు శ్రీశైలంముదిరాజ్, టిపిసిసి సభ్యులు, బిఎన్‌ఆర్‌కెఎస్ రాష్ట్రఅధ్యక్షులు దరిపల్లి చంద్రం, ఆర్టీఏ సభ్యులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు సొప్పదండి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకుల సాకి అనంద్, బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**చిట్కుల్ ఎన్ఎంఆర్ కార్యాలయంలో...**



కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నీలం మధుముదిరాజ్

**పటాన్‌చెరు, డిసెంబరు 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన పోలీస్ కిష్టయ్య త్యాగం మరువలేనిదని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. సోమవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ ఎన్ఎంఆర్ కార్యాలయంలో పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన కిష్టయ్య చిత్రపటానికి నీలం మధు ముదిరాజ్ పూలమాలలు వేసి ఘన నివాళులను అర్పించారు.

## రాష్ట్రస్థాయి పెయింటింగ్‌లో విద్యార్థి ప్రతిభ



పెయింటింట్‌లో గెలిచి మొదటి బహుమతిని అందుకుంటున్న వర్ష

**కొండపాక, డిసెంబరు 1, ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి పెయింటింగ్ పోటీల్లో కుకునూరుపల్లి సెయింట్ అన్స్ హైస్కూల్ విద్యార్థి రెడ్డమైన వర్ష ప్రథమ బహుమతి సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చంటి తెలిపారు. సోమవారం కొమురం భీమ్ అదివాసి అడిటోరియం జూబ్లీహిల్స్‌లో ఇమిడి జువెలరీస్ అధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పెయింటింగ్ పోటీల్లో వర్ష అపరేషన్ సింధూర్ పెయింటింగ్ వేసి మొదటి బహుమతి కైవసం చేసుకున్నట్లు అయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి బాబుమోహన్, ఇమిడి జువెలరీస్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్‌న గుప్తా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యతోపాటు క్రీడలు, పెయింటిగ్, వ్యాసరచన, క్విజ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని సూచించినట్లు అయన పేర్కొన్నారు.

## మెదక్‌లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

**మెదక్, డిసెంబర్ 1,ప్రభాతవార్త:** మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్‌రావ్ తెలిపారు. సోమవారం మెదక్‌లోని 7,8,20 వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెదక్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనన్నారు. ఇటీవల పట్టణాభివృద్ధి కోసం రూ టియూఎఫ్ఐడిసి ద్వారా రూ 55కోట్లు వచ్చాయని, వాటిని సైతం త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఏలాంటి రాజీలేదని, నియోజకవర్గ అభివృద్ధియే తన ఆకాంక్ష అని ఎమ్మెల్యే తెలిపారు. రెండేళ్ల తమ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చామన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తెచ్చి మెదక్ మున్సిపాలిటీ నీ అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదన్ రావ్ మాజీ కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ గౌడ్, మమత, శ్రీధర్ యాదవ్,దొంతి ముత్యం గౌడ్, లింగం హంజాద్, గంగాధర్, శివరామ కృష్ణ, పురం వెంకట నారాయణ హరిత నర్సింగ్ రావ్, బట్టి సులోచన, గోదల జ్యోతి, స్వరూప, దయా సాగర్, భానీ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపనలు పాల్గొన్న ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావ్

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేతలు



కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

**కుల్కచర్ల, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలోని పలువురు బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చంద్రభూపాల్ ఆధ్వర్యంలో సోమవారం భారీగా కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు అన్నివిధాల సంక్షేమపథకాలు అందుతున్నాయని, ప్రజాపాలనను చూసి పలువురు పార్టీలోకి వచ్చారని తెలిపారు. అత్యధిక స్థానాల్లో పార్టీగెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గెలుపు దిశగా కార్యకర్తలతో ప్రణాళిక..!

**-5వ వార్డు అభ్యర్థి చించేటి కృష్ణగౌడ్**



కార్యకర్తలతో చర్చిస్తున్న 5వ వార్డు సభ్యుడు చించేటి కృష్ణగౌడ్

**నందిగామ, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
సమష్టిగా శ్రమిద్దాం.. 5వ వార్డు కైవసం చేసుకుందామని కాంగ్రెస్ బలపరిచిన 5వ వార్డు అభ్యర్థి చించేటి కృష్ణగౌడ్ గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. సోమవారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న. ఓ హోటల్ వద్ద తమ అనుచరవర్గంతో అభ్యర్థుల బలం, బలహీనతలపై బేరీజు వేసుకున్నారు. గెలుపేలక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగుదామని కంకణం కట్టుకున్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన అవసరం



ఎయిడ్స్ పై ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**కుల్కచర్ల, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అని, వ్యాధి నిర్మూలనపై విస్తృత ప్రచారం అవసరమని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని హెల్త్ అసిస్టెంట్ వెంకటయ్య, కెవియం పాఠశాల ప్రిన్సిపల్ సాయికుమార్ అన్నారు. సోమవారం కెవియం పాఠశాల ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రకరకాల కారణాలతో ఎయిడ్స్ సోకుతుందని, ఎయిడ్స్ రోగులను సాధారణ చులకన చేయారాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న వాటర్‌ట్యాంక్‌ను తొలగించాలి



శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంక్‌ను పరిశీలిస్తున్న అధికారులు

**కుల్కచర్ల, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
శిథిలావస్థకు చేరుకున్న వాటర్‌ట్యాంక్‌ను తొలగించాలి తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ లలిత, డిఈ సుబ్రహ్మణం అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో 60వేల సామర్థ్యంగల వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరింది. 1999వ సంవత్సరంలో ప్రారంభించబడిన వాటర్‌ట్యాంకు ప్రస్తుతం ప్రమాదకరంగా మారడంతో వెంటనే తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, కారోబర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవం



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, తదితరులు

**కేశంపేట, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
కేశంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నికిత మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల పట్ల అపోహలు వీడాలని అన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ర్యాలీ నిర్వహించి ఎయిడ్స్ వ్యాధిపట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముర్తుజ, ఎంపిహెచ్ఓ శ్రీనివాసులు, ఆసుపత్రి సిబ్బంది అంజిలమ్మ, మెర్సి, చంద్రశేఖర్, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌డి అవార్డుకు ఎంపికైన అధ్యాపకురాలు

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీకి చెందిన ఎం.రాధిక పిహెచ్‌డికి అవార్డుకు అర్హత సాధించిందని కళాశాల యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ నిబంధనల ప్రకారం సూచించిన అధ్యయన కోర్సును అభ్యసించి తాప వికిరణం ప్రభావం ఎంహెచ్‌డి నానోఫ్లూయిడ్ వేడి, ద్రవ్య ప్రసరణ బౌండరీ లేయర్ ప్రవాహ సమస్యలు ప్రసారిత ఉపరితలంపై ఒక సంఖ్యా సాంకేతిక పద్ధతి అనే అంశంపై పిహెచ్‌డీ థీసిస్‌ను ప్రొఫెసర్ వై.ధర్మేందర్‌రెడ్డి గణితశాస్త్ర విభాగం పర్యవేక్షణలో సమర్పించినట్లు తెలిపారు. గత నెల 22 వ తేదీన ఐఐటి తిరుపతికు చెందిన డాక్టర్ సిహెచ్ మరియప్పన్ ఆధ్వర్యంలో జరిగిన వైవా పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పరీక్షకుల ప్యానెల్ సిఫార్సుల మేరకు ఎం.రాధిక డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పిహెచ్‌డి అవార్డుకు అర్హత సాధించినట్లు తెలిపారు.

# అన్నా.. తగ్గేదేలే నేనే ఉంటా..

**-బుజ్జగింపుల పర్వంలో అభ్యర్థులు బిజీబిజీ**
**-అన్నా నీ కాల్మొక్త.. ఒకసారి అవకాశం ఇవ్వమని వేడుకోలు**
**-కన్హ శాంతివనం ఏకగ్రీవం**

**నందిగామ, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
నందిగామ మండలంలో మొత్తం 19 గ్రామ పంచాయతీలు ఉండగా కన్హ శాంతివనం ఏకగ్రీవమైంది. ఏలేటి మధుసూదన్‌రెడ్డి సర్పంచ్‌గా అధికారులు ప్రకటించారు. మిగతా 18 గ్రామ పంచాయతీల్లో 140మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలుకాగా, ఇందులో పరిశీలనలో 45 దరఖాస్తులను తొలగించడంతో 95మంది సర్పంచ్ అభ్యర్థులు మిగిలారు. 170వార్డులకుగాను 570 మంది నామినేషన్ వేయగా, పరిశీలనలో 506 మంది అభ్యర్థులు మిగిలారు. ప్రక్రియలో విత్ డ్రా గడువు దగ్గరపడుతుండడంతో ఆశావహులు బుజ్జగింపులు మొదలుపెట్టారు. అభ్యర్థుల కుటుంబ సభ్యులతో సంప్రతింపులు జరుపుతున్నారు. గెలిచాక కంపెనీలో కాంట్రాక్ట్ ఇప్పిస్తా, లేకుంటే మీ పిల్లలకు ఉద్యోగాలు పెట్టిస్తా, అన్నా ఈసారి నాకు అవకాశం ఇవ్వు అంటూ డబ్బులతో ప్రలోభాలకు గురిచేస్తూ నామినేషన్ ఉపసంహరించడానికి శతవిధాల ప్రయత్నంచేస్తున్నారు. నందిగామ మండలం సిడితండ, సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తిని ఎమ్మెల్యే సమక్షంలో ఒప్పించారు. అదే గ్రామపంచాయతీలో మరో సర్పంచ్ అభ్యర్థిని విత్ డ్రా చేసుకోమని బ్రతిమిలాడుతున్నారు. రంగాపూర్ లో నామినేషన్ వేసిన ముగ్గురు సర్పంచ్ అభ్యర్థుల విత్‌డ్రా కోసం చర్చలు కొనసాగుతున్నాయి. వెంకమ్మగూడలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన బుయ్యని వీరేందర్‌గౌడ్‌ను విత్‌డ్రా కోసం ఎమ్మెల్యే సమక్షంలో ఒప్పించారు. మరో కాంగ్రెస్ సర్పంచ్‌ని ఒప్పించే ప్రయత్నం చేసినా, ఆ సర్పంచ్ ససేమిరా అనడంతో ఆ ప్రయత్నం విఫలమైందని తెలుస్తుంది. బుగ్గోనిగూడలో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థులుగా ముగ్గురు వేశారు. ఇందులో ఇద్దరినీ విత్‌డ్రా చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించినా తగ్గేదేలేదని అంటున్నారు. నందిగామలో ఓ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని నామినేషన్ విత్‌డ్రా చేసుకోమని అభ్యర్థి ఇంటిచుట్టూ కందిరీగల్లా తిరుగుతున్నట్లు సమాచారం. ఇదేతరహాలో వార్డుసభ్యుల అభ్యర్థులను సైతం ఒప్పించి విత్‌డ్రా చేయడం కోసం డబ్బులకు, నజరానాలకు, ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు జనం చర్చించుకుంటున్నారు.

## బిఆర్ఎస్ అధికస్థానాలు కైవసం చేసుకోవాలి

**-మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి**



ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

**పూడూరు, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
ఐక్యమత్యంతో పనిచేసి మండలంలో అత్యధిక సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి సూచించారు. పంచాయతీ ఎన్నికల సందర్భంగా సోమవారం పూడూరు మండల కేంద్రంలోని వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పేదల కోసం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన కెసిఆర్ తెలంగాణను దేశంలోని అగ్రగామిగా నిలిపారన్నారు. బిఆర్ఎస్‌పార్టీ ఉద్యమంతో ఉద్భవించిందని, మరో రెండేళ్లలో రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మండలంలో అధిక సర్పంచ్‌లు గెలిస్తేనే అధికారులు తమమాట వినే అవకాశం ఉంటుందని వివరించారు. ఈసందర్భంగా మండలపరిధిలోని తుర్క ఎన్కేపల్లి, పూడూరు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీఎంపిపి మల్లేశం, మాజీఎఎంసి ఛైర్మన్ అజారుద్దీన్, పిఎసిఎస్ ఛైర్మన్ నరసింహారెడ్డి, రాజేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు బుచ్చన్నయాదవ్, అజీమ్, రైస్‌కాన్, దేవనేనిగూడ వెంకటయ్య, లక్కం సత్యనారాయణ, యాదవరెడ్డి, అమీర్‌అలీ, మాణిక్యంగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ రచయిత, కవి రవిప్రకాష్‌కు సేవారత్న

**షాద్‌నగర్ టౌన్, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
ప్రముఖకవి, రచయిత, విద్యావేత్త హర్మాన్ రవిప్రకాష్‌కు భారత రాజ్యాంగ దినోత్సవం ముగింపు ఉత్సవాల సందర్భంగా సేవారత్న అవార్డు 2025కు ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్రశాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్‌నారాయణముదిరాజ్ ఒక పత్రికాప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 6వ తేదీ శనివారం ఉదయం 10గంటలకు హైదరాబాద్ నగరం ఆబిడ్స్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో రాజ్యాంగ దినోత్సవ ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని ఈ అవార్డును ప్రదానం చేస్తారని తెలిపారు. హర్మాన్ రవిప్రకాష్ గ్రామీణ నిరుపేద విద్యార్థులకు సహాయసహకారాలు అందిస్తూ నిర్విరామంగా సేవలందిస్తున్నారు. ప్రస్తుతం షాద్‌నగర్‌లోని వివేకానంద పాఠశాల కరస్పాండెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద విద్యార్థులు చదువుకోవాలన్న ఉద్దేశంతో విద్యార్థులకు విద్యాభివృద్ధికై ఎనలేని కృషి చేస్తున్నారు. తాను పుట్టిన గ్రామంలో అందరూ చదివి ఉన్నతశిఖరాలకు ఎదగాలన్నదే తన ఆశయమని వివరించారు.

## సొంతగూటికి మాజీ కాంగ్రెస్ నాయకులు



సొంతగూటిలో చేరిన మాజీ కాంగ్రెస్ నాయకులు

**మహేశ్వరం, డిసెంబరు 1 ప్రభాతవార్త:**
మహేశ్వరం మండలం ఉప్పుగడ్డగ్రామానికి చెందిన బిఆర్ఎస్‌పార్టీ నాయకులు మోహన్‌నాయక్, రవినాయక్, సోమ్లానాయక్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి సమక్షంలో మండల మాజీ ఎస్టీసెల్ అధ్యక్షుడు నేనావత్ రాజునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈసందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజాపాలనకు ఆకర్షితులైన వారంతా స్వతహాగా తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కొత్తగాచేరిన నాయకులకు ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదివాసి కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బంచిలాల్ నాయక్, రాజ్‌కుమార్‌నాయక్, శ్రీనునాయక్, రవినాయక్, మున్నానాయక్, భరత్, సురేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్న సర్పంచ్ అభ్యర్థి

**నందిగామ, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
నందిగామ మండలం వీర్లపల్లి బిఆర్ఎస్ యువనాయకుడు, వీర్లపల్లి సర్పంచ్ అభ్యర్థి చిందం పాండు సోమవారం ఉదయం వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. కాశీ మహా పుణ్యక్షేత్రం నుండి వచ్చిన నిష్ణాతులైన వేదపండితులు వేదమంత్రాలతో చిందం పాండు శ్రావ్య దంపతులను దీవించారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఎన్నికల నామినేషన్ల ు పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**మోమిన్‌పేట్, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
మోమిన్‌పేట మండలపరిధిలోని వెల్చాల్‌గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సోమవారం పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికలు పురస్కరించుకుని గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సోమవారం తనిఖీచేశారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీచేసిన నోటిఫికేషన్ వివరాలు క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్‌సెంటర్ వద్ద హెల్ప్‌డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా అమలయ్యేలా చూడాలని, నిర్ణీత గడువు లోపల నామినేషన్‌లు స్వీకరించేందుకు టోకెన్లు జారీచేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలు తెలు పుతూ, వయోపరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి, అకౌంట్‌ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచిం చారు. కలెక్టర్‌తోపాటు ట్రైనీకలెక్టర్ హర్ష్ చౌదరి, ఎంపిడిఓ సృజన సాహిత్య, ఎంఆర్ఓ రవీందర్, ఆర్బీఐ గోవర్ధన్, రిటర్నింగ్ అధికారులు, అదనపు రిటర్నింగ్ అధికారులు పంచాయతీ కార్యదర్శులు, పోలీసు సిబ్బంది సంబం ధిత అధికారులు పాల్గొన్నారు.

## బిసిసేన దూసుకుపోవాలి

**-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



ఎమ్మెల్యేను కలిసిన బిసి సేన నాయకులు

**షాద్‌నగర్, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
జనాల్లోకి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బిసిసేన అంకితభావంతో దూసుకుపోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఛైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం షాద్‌నగర్‌లో బిసిసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర ఆధ్వర్యంలో సంఘం నాయకులు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులను కలుసుకొని నూతనసంఘం ఏర్పాటు ఆవశ్యకతను వారికి వివరించారు. ఆర్.కృష్ణయ్య ఉద్యమప్రస్థానానికి సంబంధించిన ఉద్యమ ఉజ్వల పుస్తకాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. ఈసందర్భంగా బిసిసేన జాతీయ అధ్యక్షులు కత్తి చంద్రశేఖర అప్ప సంఘం ప్రధాననాయకులు జక్కుల జలజ భాగ్యలక్ష్మిగౌడ్, స్రవంతిరాజ్, మేకల వెంకటేష్, చందులాల్, జమాల్పూర్ గడ్డమీద రమేష్, పుష్పమ్మ, అరుణ, రాములుగౌడ్ భావన, శివ తదితరులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ పలువురు జనసేననాయకులను అదేవిధంగా మహిళానాయకురాళ్లకు శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిసినేతలతోపాటు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మొహమ్మద్ అలీఖాన్ బాబర్, రఘునాయక్, మహమ్మద్ ఇబ్రహీం, ముబారక్ అలీఖాన్, రాజునాయక్ తదితరులు ఉన్నారు.

## గీతాసారాంశమే జీవితసారాంశం..

**-టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**

**షాద్‌నగర్, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
భగవద్గీతలో చెప్పే ప్రతిమాట మనిషి జీవితంతో ముడిపడి ఉంటుంది. గీతా సారాంశాన్ని అర్థంచేసుకొని పాటించగలిగితే మనిషి దైవమంతగొప్పగా జీవితంలో ఎదగగలుగుతాడని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని శివమారుతి అయ్యప్ప గీతామందిరంలో జర్నలిస్ట్ కెపి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వాముల అన్నభిక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గీత ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయకమిటీ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రెటికల్ నందీశ్వర్, కోశాధికారి దాస కృష్ణయ్య ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేను సన్మానించి భగవద్గీతను అందించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ అగ్గనూర్ విశ్వం, జర్నలిస్ట్ కెపి, ఆంజనేయులు, నందీశ్వర్, మురళి, రాజావరప్రసాద్, జర్నలిస్టులు లక్కాకుల రమేష్, సీనియర్ జర్నలిస్ట్ రంగనాథ్, బాలరాజేష్, మహేష్ భైరమోని, రాకేష్, మల్లేష్, దిర్శిణం శంకర్, రవి, కృష్ణ, సాయినాథ్‌రెడ్డి, వానరసి జగన్, బాలు, ఎరుపుల నర్సింహ, ఇంజమూరి వెంకటేష్, షకీల్, రియాజ్, బూర్గుల రమేష్, ప్రవీణ్, మల్చలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల పోరులో అన్నీ మిత్రపక్షాలే...!!

**-పొత్తులు కుదుర్చుకున్న వేళ**
**-జిపిల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:**
నా పార్టీ, నీ పార్టీ అంటూ నిన్నమొన్నటి వరకు ఆధిపత్య ధోరణి ప్రదర్శించుకున్న రాజకియ పార్టీల నేతలు ఇప్పుడు ఒక్కటైనారు. సర్పంచ్ కుర్చీ కోసం అధినేతల ఆదేశాలను పక్కనబెట్టారు. ప్రత్యర్థిని ఓడించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. తాండూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఈ వింత తంతు చాలా గ్రామాల్లో కనిపిస్తోంది. యాలాల మండలంలో కాంగ్రెస్, బిజెపి నేతలు ఒక్కటైనట్లు తెలిసింది. మండలకేంద్రంతో సహా పలు గ్రామాల్లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఇద్దరేసి అభ్యర్థులు బరిలో నిలుచున్న చోట బిజెపి అనుకూలంగా మలుచుకునే యత్నం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో అభ్యర్థికి మద్దతు ఇచ్చి గెలిపించాలని చూస్తోంది. బడానేతలు కూడా బహిరంగంగా ప్రకటిస్తుండటం చర్చనీయంగా మారింది. మండలంలో దశాబ్దాలుగా ఓ కుటుంబానికి చెందిన కాంగ్రెస్ నేతకు వ్యతిరేకంగా ఇరు పార్టీల నేతలు ఒక్కటైనారు. ఇలా ఉండగా పలు గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తోంది. పెద్దేముల్ మండలంలో పలు గ్రామాల్లో వార్డు మెంబర్లను ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చేందుకు బిజెపి నేతలు ముందుకు వచ్చారు. తమకూ రెండు వార్డులు ఏకగ్రీవం చేయాలని ముఖ్యనేత ఒకరు కాంగ్రెస్ నాయకుల ముందు ప్రతిపాదించారు. అందుకు వారు తిరస్కరించినట్లు తెలిసింది. బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, తాండూరు మండలాల్లో అన్నిరాజకీయ పార్టీలు ఇలా పరస్పరంగా పొత్తులు కుదుర్చుకోవడం చర్చనీయాంశంగా మారింది.

## నేతాజీ పాఠశాలలో గీతాజయంతి వేడుకలు



విద్యార్థులకు భగవత్ గీత పుస్తకాలను అందిస్తున్న జయతీర్థాచారి

**కొడంగల్, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
గీతాజయంతి వేడుకలను పట్టణంలోని నేతాజీ గురుదేవ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకసంఘం (డిడిఎస్ఎస్) జిల్లా అద్యక్షులు లోకూర్తి జయతీర్థాచారి 100 భగవత్ గీతా పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భగవత్‌గీతలోని రెండుశ్లోకాలను ప్రతిరోజు పారాయణం చేయాలని అన్నారు. విద్యార్థిదశ నుంచే గీతాపఠనంతోపాటు దైవచింతన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా ఎన్నికలు జరుపుకోవాలి

**-రెచ్చగొట్టేవిధంగా పోస్టులు పెడితే చర్యలు తప్పవు: ఎస్ఐ శంకర్**

**పెద్దేముల్, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
ఎన్నికల నిబంధనలను పాటిస్తూ ఎన్నికలను శాంతియుతంగా జరుపుకోవాలని పెద్దేముల్ ఎస్ఐ శంకర్ అన్నారు. ఈసందర్భంగా సోమవారం ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ సోషల్‌మీడియా వేదికగా ఎవరు కూడా రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, ద్వేషపూరిత, వర్గవైషమ్యాలు రేకెత్తించే వ్యాఖ్యలు, పోస్టులు, వీడియోలు పెడితే కఠినచర్యలు తప్పవని అన్నారు. అదే విధంగా వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే గ్రూపు అడ్మిన్లపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల సమయంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని, శాంతిభద్రతలకోసం ప్రజలందరు సహకరించాలని ఎస్ఐ శంకర్ విజ్ఞప్తి చేశారు.

## అపోహలను నమ్మొద్దు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతా..

**-కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల ఉపాధ్యక్షుడు ప్రకాష్‌గౌడ్**

**కేశంపేట, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
అపోహలను నమ్మొద్దు కాంగ్రెస్‌పార్టీలోనే కొనసాగుతానని కాంగ్రెస్‌పార్టీ కేశంపేటమండల ఉపాధ్యక్షుడు ఎ.ప్రకాష్‌గౌడ్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో లేమామిడి గ్రామం 9వవార్డు సభ్యుడిగా పోటీచేస్తున్న సమయంలో కొందరువ్యక్తులు కావాలని తప్పుడు ప్రచారంచేస్తూ తనను ఓడించే ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ నేపథ్యంలో మండల కాంగ్రెస్ పెద్దలు, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వీరేశం జోక్యం చేసుకొని పరిస్థితులను సమీక్షించారని ప్రకాష్ అన్నారు. రాజకీయంగా దెబ్బతీసేందుకు కొందరు ప్రయత్నించినప్పటికీ, నానమ్మకం మాత్రం ఒక్కటే కాంగ్రెస్‌పార్టీలోనే కొనసాగుతాను. వార్డు మెంబర్‌గా గెలిచి చూపిస్తాను. అలాగే మండలంలోని కాంగ్రెస్‌పార్టీ నుంచి చేస్తూనే సర్పంచ్, వార్డు అభ్యర్థుల విజయంకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం మాట్లాడుతూ రాజకీయంగా ప్రకాష్‌గౌడ్‌ను ఎదుర్కొనే శక్తి లేక ఆయనపై అసత్యపు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఆయన అన్నారు. ప్రకాష్‌గౌడ్‌పై మాకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు కార్యక్రమం

**కేశంపేట, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
కేశంపేట మండల పరిధిలోని కాకునూర్ గ్రామంలో కార్తీకమాసం పురస్కరించుకుని గ్రామంలో 41రోజులు భక్తిశ్రద్ధలతో వేకువఝామున నాలుగు గంటలకు నిద్ర లేచి చన్నీటి స్నానాన్ని ఆచరించి నగర సంకీర్తనలో భాగంగా భగవంతుని నామస్మరణతో డప్పువాయిద్యాలు, తబలాలతో భజన, సంకీర్తనలతో గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించి నిద్రలో ఉన్న గ్రామాన్ని భగవంతుని నామస్మరణతో నిద్రలేపుతూ ప్రజల్లో భక్తిని ప్రేరేపించడం ప్రజల్లో భగవాన్ నామస్మరణ ద్వారా ఆధ్యాత్మిక భావాలను కలిగించి, మానసిక ప్రశాంతతను కలిగించి, సంకీర్తనలు చేసేవారికి వినేవారికి గ్రామంలోని ప్రజలందరికీ కూడా మంచిజరగాలనే ఉద్దేశంతో ఈమేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మేలుకొలుపు నిర్వాహకులు జట్టూరి నాగిరెడ్డి తెలిపారు. అనంతరం మేల్కొలుపు చివరిరోజు కావడంతో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేకపూజలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎదురె మల్లేష్, కోడూరు నర్సింలు, బంద రాములు, గజ్జె యాదయ్య, మోటో శ్రీను, పల్లె లక్ష్మణ్ దన్నే శివరాములు, ఎదిరె శ్రీశైలం, టేకుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం కల్పించండి అభివృద్ధి చేసిచూపిస్తా

**-కొత్తపేట సర్పంచ్ అభ్యర్థి పాలాది రశ్మిశ్రీనివాస్**

**కేశంపేట, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
ఆదరించి అవకాశాన్ని కల్పిస్తే కొత్తపేట గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసి ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతానని కొత్తపేట సర్పంచ్ అభ్యర్థి పాలాది రశ్మిశ్రీనివాస్ స్పష్టం చేశారు. ఆదరిస్తే ఈపనులన్నీ చేసిపెడతానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ప్రతి కులసంఘానికి సంక్షేమనిధి, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు నెలకు 300 ఆసరా పెన్షన్, 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరికి 5లక్షల ఉచితబీమా, పుట్టిన ప్రతి ఆడపిల్లకి బంగారుతల్లి కానుకగా రూ.11111/ అందజేత, గ్రామంలోని అన్ని ఇళ్ల టాక్స్ మాఫీ, లేఅవుట్ లేని ఇళ్ళు అన్నిటికీ లేఅవుట్ ఆమోదం, మండలం ఏర్పాటుకు, హాస్పిటల్ ఏర్పాటుకు కృషి, ఆడపడుచులకు ఉచిత టైలరింగ్, ఎంబ్రాయిడరీ, కుటీర పరిశ్రమ శిక్షణ మార్కెటింగ్, గ్రామంలో ఉచిత ట్యూషన్స్, స్టడీహాల్, గ్రంథాలయం ఏర్పాటు, బతుకమ్మ, కార్తీకదీపాలు విడవడానికి చెరువులో డ్రైనేజీ కలవని చోట ఘాట్ ఏర్పాటు, ప్రతి కాలనీలో సిసి కెమెరా, ప్రతి ఇంటికి డ్రైనేజీ, సిసి రోడ్, రైతులకు ప్రతి సంవత్సరం ఉచిత భూసార పరీక్షలు, వ్యవసాయ శిక్షణ, ప్రతి కుంటుంబానికి కాశి, అయోధ్య యాత్ర దర్శనం తదితర హామీలను ఇచ్చారు.

## పట్టుదలతో చదివితే విజయం వరిస్తుంది

**-మండల విద్యాధికారి చంద్రశేఖర్**



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న విద్యాధికారి దృశ్యం

**కేశంపేట, డిసెంబరు 1, ప్రభాతవార్త:**
ఈఎల్‌టిపిఎ ఆధ్వర్యంలో కేశంపేట మండలకేంద్రంలో జరిగిన తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్, ఎడ్యుకేషన్ పరీక్షల్లో మండలస్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు మండలవిద్యాధికారి చంద్రశేఖర్ సోమవారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మండలవిద్యాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ పట్టుదలతో చదివితే విజయం వరిస్తుందని అన్నారు. ఇంగ్లీషులో పట్టు సాధించినప్పుడు అన్ని పరీక్షల్లో ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులకు సూచించారు. సీనియర్ విభాగంలో గెలుపొందిన విజేతలు జె.స్పందన జడ్‌పిహెచ్ఎస్ కొత్తపేట, అమీనా జడ్పిహెచ్ఎస్ కేశంపేట, జూనియర్ విభాగంలో ఎస్.అక్షిత జడ్పిహెచ్ఎస్ కొత్తపేట, మన్యశ్రీ జడ్‌పిహెచ్ఎస్ పాపిరెడ్డిగూడ, బహుమతులను గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఈఎల్‌పిటి మండల కన్వీనర్ ఎ.శ్రీనివాస్, ఉపాధ్యాయులు జ్యోతి, రాజేశ్వరి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.